క్లుప్తంగా

నేడు షాబాద్ మండల సర్వసభ్య సమావేశం

షాబాద్: షాబాద్ మండల సర్వసభ్య సమావేశం నేడు(గురువారం) నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ అనురాధ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ ప్రశాంతిరెడ్డి అధ్యక్షతన సమావేశం ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే కాలె యాదయ్య, జెడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి తదితరులు హాజరవుతారన్నారు. అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆయా శాఖాల అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

విద్యుత్ స్తంభాన్ని తొలగించరూ?


నిరుపయోగంగా ఉన్న విద్యుత్ స్తంభం

నందిగామ: మండల కేంద్రం నందిగామ గ్రామ పంచాయతీ పరిధిలోని అయ్యప్ప స్వామి ఆలయం రైల్వే ట్రాక్ సమీపంలో నిరుపయోగంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. నిరుపయోగంగా ఉన్న విద్యుత్ స్తంభం దారి మధ్యలో ఉండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

బాధిత వ్యక్తికి ఆర్థిక సాయం

కొత్తూరు: అనారోగ్యంతో చికిత్స పొంది ఇంట్లో కోలుకుంటున్న ఓ వ్యక్తికి పీసీసీ ప్రధాన కార్యదర్శి శంకర్ బుధవారం రూ. 25 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరిగూడకు చెందిన బాల్‌రాజుగౌడ్ ఇటీవల అనారోగ్యానికి గురైయ్యాడు. చికిత్స అనంతరం ఆస్పత్రి నుంచి ఇంటికి రాగా, శంకర్ ఆయను పరామర్శించి, ఆర్థిక సాయం చేశారు.

కొందుర్గు నూతన ఎస్ఐగా కృష్ణయ్య



కొందుర్గు: కొందుర్గు నూతన ఎస్ఐగా కృష్ణయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇది వరకు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు నెలరోజుల క్రితం సీసీఎస్ మాదాపూర్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నార్సింగి నుంచి కృష్ణయ్యను బదిలీ చేస్తూ నాలుగురోజుల క్రితం సైబరాబాద్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతలను కాపాడేందుకు తగిన కృషి చేస్తానని అన్నారు.

చేవెళ్ల ఆర్డీఓగా సాయిరాం బాధ్యతల స్వీకరణ


ఆర్డీఓను సన్మానిస్తున్న బీజేపీ నేత అనంత్‌రెడ్డి

చేవెళ్ల: చేవెళ్ల ఆర్డీఓగా పి.సాయిరాం బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన వేణుమాధవ్ రావు సెక్రటేరియేట్‌కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో మెదక్ ఆర్డీఓగా ఉన్న పి.సాయిరాం బదిలీపై చేవెళ్లకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. అనంతరం ఆర్డీఓను చేవెళ్ల బీజేపీ మండలపార్టీ ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు.

గిరిజనులే గద్దె దింపుతారు

ఆదివాసీ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనునాయక్

షాద్‌నగర్‌రూరల్: రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో గిరిజన ఆదివాసీలు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు సిద్ధంగా ఉన్నారని ఆదివాసీ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనునాయక్ అన్నారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. తండాల్లో అభివృద్ధి జరిగిందని బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ఏ తండాలో అభివృద్ధి జరిగిందో చూపించాలన్నారు. తండాల్లో గ్రామపంచాయతీ భవనాలను కూడా నిర్మించలేదని విమర్శించారు. తండాలకు సరైన రోడ్లు, అంతర్గత మురుగు కాలువలు, సీసీ రోడ్లు వంటి వసతులను కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తండాల్లో నెలకొన్న వాస్తవ పరిస్థితులపై మాట్లాడాలని హితవు పలికారు. సమావేశంలో తులసీరామ్ రాథోడ్, గోపాల్ నాయక్,రమేష్‌నాయక్, రాముునాయక్, ఉమానాయక్, గణేష్‌నాయక్, మోహన్‌నాయక్, గణేష్‌రాథోడ్, సంజునాయక్, రాజునాయక్, శంకర్‌నాయక్, సంతోష్‌నాయక్ పాల్గొన్నారు.

ప్రజారోగ్యం పట్టని అధికారులు

నేడు మరో క్రషర్ ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ

- వ్యతిరేకిస్తున్నప్పటికీ అనుమతులు జారీ
- కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నామంటున్న ప్రజలు


సిద్ధాపూర్‌లో కొనసాగుతున్న స్టోన్ క్రషింగ్ క్వారీ

కొత్తూరు: ఎక్కడైనా కాలుష్య పరిశ్రమలను ఏర్పాటు చేసే ముందు సంబంధిత శాఖల అధికారులు సమీప గ్రామాల్లోని ప్రజలు, ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇచ్చి అభిప్రాయ సేకరణ చేపడతారు. అక్కడ ప్రజలు పరిశ్రమలు, స్టోన్ క్రషింగ్ యూనిట్లకు అమోదం తెలిపారా.. వ్యతిరేకించారా? అనే విషయాలను ఉన్నతాధికారులకు నివేదిస్తారు. ముఖ్యంగా ప్రజాభిప్రాయ సేకరణలో మెజార్టీ ప్రజలు వ్యతిరేకిస్తే పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు జారీ చేయరు. కానీ కొత్తూరు మండలం సిద్ధాపూర్, కొడిచర్ల గ్రామాల్లో మైనింగ్, కాలుష్య నియంత్రణ అధికారులు నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణ అనుమానాలకు తావిస్తుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నేడు(గురువారం)సిద్ధాపూర్‌లోని సర్వే నంబర్-361లో స్టోన్ క్రషింగ్ కోసం ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్నట్లు అధికారులు ప్రకటించడంతో స్థానిక రైతులు, ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.

తీవ్ర అభ్యంతరం

సిద్ధాపూర్, కొడిచర్ల, ఇన్ముల్‌నర్వ గ్రామ శివారుల్లో గతంలో పలు స్టోన్ క్రషింగ్ యూనిట్లకు ప్రభుత్వం అనుమతులు జారీ చేసింది. కాగా, ఇటీవల ఆయా యూనిట్లకు లీజు గడువు ముగియడంతో తిరిగి కొనసాగించేందుకు అధికారులు అక్కడ ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్నారు. ఈ సమావేశాలకు జిల్లా అదనపు కలెక్టర్, పీసీబీ, మైనింగ్‌తో పాటు ఆయాశాఖల అధికారులు హాజరవుతున్నారు. వీరి సమక్షంలోనే ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన వారిలో 90 శాతం మంది ప్లాంట్ల ఏర్పాటును వ్యతిరేకిస్తున్నారు. అయినప్పటికీ సదరు శాఖల నుంచి కొన్ని రోజుల తర్వాత ప్లాంట్ల ఏర్పాటుకు యథేచ్ఛగా అనుమతులు జారీ అవుతున్నాయి. తమ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా అధికారులు ప్లాంట్ల ఏర్పాటు కోసం అనుమతులు జారీ చేయడాన్ని రైతులు, ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అలాంటప్పుడు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాలను చేపట్టడం ఎందుకని ప్రశ్నిస్తున్నారు. క్షేత్రస్థాయిలో స్టోన్ క్రషింగ్ వల్ల తీవ్రంగా నష్టపోతున్నాయని సిద్ధాపూర్, కొడచర్ల గ్రామాలకు చెందిన ప్రజలు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాలుష్యంతో నష్టపోతున్నాం..

స్టోన్ క్రషింగ్ యూనిట్ల నుంచి వెలువడే దుమ్ము కాలుష్యంతో పంటలు, బ్లాస్టింగ్ ప్రకంపనలతో బోర్లు లోపల కూరుకుపోతున్నాయని రైతులు వాపోతున్నారు. దానికి తోడు ప్రకంపనల ధాటికి ఇళ్ల గోడలు సైతం పగుళ్లు వస్తున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. బ్లాస్టింగ్ సమయంలో పెద్ద పెద్ద రాళ్లు వ్యవసాయ భూముల్లో పడుతున్నాయని, ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్న ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా బ్లాస్టింగ్‌ల ధాటికి ఎగిరే రాళ్లతో నెమళ్లు సైతం మృత్యువాత పడుతున్నాయని వివరించారు.

ఆత్మగౌరవ సదస్సును విజయవంతం చేయండి


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఫోరం నాయకులు

షాబాద్: ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సును విజయవంతం చేయాలని చేవెళ్ల నియోజకవర్గం మాజీ ఇన్‌చార్జి ఆంజనేయులు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జి మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ వాల్‌పోస్టర్‌ను ఉద్యమకారుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు సయ్యద్ ఇబ్రహీం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి రూ. 10వేల కోట్లు కేటాయించాలన్నారు. నామినేటెడ్ పదవుల్లో ఉద్యమకారులకు ప్రాధాన్యం కల్పించాలన్నారు. ఉద్యమకారులకి పెన్షన్, ఉచిత బస్సు, ట్రైన్‌పాసులను, ఆరోగ్య కార్డులను, 300 గజాల ఇంటి స్థలాన్ని వడ్డీలేని రుణాలను కేటాయించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు బేగరి రాజు, కుమ్మరి చెన్నయ్య, జనార్దన్, సీతారామరాజ్ తదితరులున్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఉద్యమకారుల సంఘం షాబాద్ మండల అధ్యక్షుడిగా చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి మల్లేష్, ఉపాధ్యక్షుడు సయ్యద్ మతీన్, సహాయ కార్యదర్శి శ్రీశైలంయాదవ్, నర్సింహులు, కోశాధికారి భారత్, ప్రచార కార్యదర్శి శివ, మీడియా కార్యదర్శి శ్రీనివాస్, సంస్కృతిక కార్యదర్శి రమేష్, గౌరవ సలహా దారులు యాదయ్యగౌడ్, మహిళ అధ్యక్షురాలు సయ్యద్ గౌసియాబేగం, ఉపాధ్యక్షురాలు లక్ష్మి, కార్యవర్గ సభ్యులు గడ్డం బాలరాజ్, తదితరులున్నారు.

రానున్నది బహుజన రాజ్యమే

బీఎస్పీ నాయకుడు కర్రె శ్రీశైలం

షాబాద్: రాష్ట్రంలో రాబోయేది బహుజన రాజ్యమేనని బీఎస్పీ చేవెళ్ల అసెంబ్లీ ఉపాధ్యక్షుడు కర్రె శ్రీశైలం పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో కార్మిక విభాగం జిల్లా కన్వీనర్ మాలగళ్ల యాదిగిరి, రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షుడిగా యాపచెట్టు యాదిగిరి, రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షుడు చిన్నగండు భాస్కర్‌లను నియమించారు. అనంతరం వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సారథ్యంలో రానున్నది బహుజన రాజ్యమేనని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలు అందరూ పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు వెంకటేశ్, నాయకులు మున్నూరు కాపు శ్రీనివాస్, కోశాధికారి రఘు, నాయకులు కుమార్, రాములు, చింటు, తరుణ్ తదితరులున్నారు.

సన్నాహక సదస్సును విజయవంతం చేయండి

ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ నర్సింహ్మా



షాద్‌నగర్‌రూరల్: ఎస్సీ వర్గీకరణ సాధనకు జిల్లాలోని మహేశ్వరంలో నేడు(గురువారం)నిర్వహించనున్న విశ్వరూప మహాసభ సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పెంటనోళ్ల నర్సింహ్మా కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. మాదిగజాతి ఆత్మగౌరవం కోసం, అభివృద్ధికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఏబీసీడీ వర్గీకరణ సాధనకు మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న పోరాటం అంతిమ దశకు చేరుకుందని తెలిపారు. సదస్సుకు మాదిగ ఉపకులాలు, నాయకులు, మేధావులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

కాంట్రాక్ట్ అధ్యాపకుల పోస్టులకు ఆహ్వానం

చేవెళ్ల: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒప్పంద అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చేవెళ్ల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. అనురాధ తెలిపారు. బుధవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ.. చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, మాథ్స్, జూవాలజీ, కంప్యూటర్ సైన్స్‌లో ఒక్కో పోస్ట్ ఖాళీలు ఉన్నాయని తెలిపారు. దీనికి అభ్యర్థుల అర్హతలు పీజీ చేసి 55శాతం మార్కులు సాధించిన వారు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50శాతం మార్కులు సాధించిన వారు దరఖాస్తులకు అర్హులని చెప్పారు. ఈ నెల 22వ తేదీలోగా కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎంపికలో నెట్, సెట్, పీహెచ్‌డీ చేసిన అభ్యర్థులకూ ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. ఇతర వివరాలకు కళాశాలలో సంప్రదించాలని చెప్పారు.

పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి


చౌదరిగూడలో రాస్తారోకో చేస్తున్న పంచాయతీ కార్మికులు, నాయకులు

కొందుర్గు: గ్రామపంచాయతీ కార్మికులను బెదిరిస్తున్న పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని బుధవారం ఏఐటీయూసీ, సీఐటీయూ, సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం చౌదరిగూడ మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల ఇన్‌చార్జి గోపాల్ మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శి పాండురంగగౌడ్ కార్మికుల పట్ల దురుసుగా ప్రవర్తించడం మానుకోవాలని హెచ్చరించారు. కార్మికులు సమ్మె చేస్తుంటే రోజువారి కూలీలకు రోజుకు రూ. 600 చెల్లించి పనులు చేయించడం బాధాకరమన్నారు. అదే లెక్కన కార్మికులకు రోజుకు రూ. 600 చెల్లించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జంగయ్య, నాయకులు రమేష్, గో పాల్, బాల్యనాయక్, పార్వతమ్మ, బాలమ్మ, జంగయ్య, పాపయ్య, రత్నయ్య పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణకు కృషి

డిప్యూటీ డీఎంహెచ్ఓ జయలక్ష్మి


సమావేశంలో మాట్లాడుతున్న జయలక్ష్మి

షాద్‌నగర్: పిల్లలలో నులి పురుగులు నివారణకు కృషి చేయాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ జయలక్ష్మి అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి ఆవరణలో డివిజన్ పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, హెల్త్ సూపర్‌వైజర్లు, ఫార్మాసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఏఎన్ఎం, డీఈఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ... పిల్లల్లో నులిపురుగుల నివారణకు వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలపారు. జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నుంచి 1 నుంచి 19ఏళ్ల లోపు పిల్లలందరికి ఆల్బెండజోల్ మాత్రలను ప్రభుత్వం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 3 నుంచి 19 ఏళ్ల లోపు పిల్లలందరికీ భోజనం చేసిన తర్వా త మాత్రలను నమిలి మిగించాలని సూచించారు. సమావేశంలో హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాసులు, డీఈఓ ఝాన్సీ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం


నియామకమైన గ్రామ కమిటీ సభ్యులు

ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దర్శన్

మొయినాబాద్: కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వస్తోందని ఆ పార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షాబాద్ దర్శన్ అన్నారు. మండలంలోని చిలుకూరులో బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించి కాంగ్రెస్‌కి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు పెరిగాయని.. రానున్న రోజుల్లో మరింత మంది చేరుతారని తెలిపారు. ఈ సందర్భంగా చిలుకూరు గ్రామకమిటీ అధ్యక్షుడిగా సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా దేవులపల్లి రాజు, మంగలి మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా జొన్నాడ రాజు, కోశాధికారిగా భూపాల్‌రెడ్డిలను నియమించారు. అలాగే, కిసాన్‌సెల్ అధ్యక్షుడిగా వెంకట్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలుగా పుష్పమ్మ, బీసీ సెల్ అధ్యక్షుడిగా సాయికుమార్, ఎస్సీసెల్ అధ్యక్షుడిగా జగన్, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా పాషా, సోషల్‌మీడియా అధ్యక్షుడిగా నవీన్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడిగా విష్ణువర్ధన్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాజేందర్‌గౌడ్‌లను నియమించారు. బీఆర్ఎస్, ఎంఆర్‌పీఎస్ పార్టీల నుంచి పలువురు నాయకులు, యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాణయ్య, మాజీ సర్పంచ్ వీరభద్రస్వామి, మాజీ ఎంపీటీసీ కుమార్, నాయకులు అనంతరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, మక్బుల్, సత్యనారాయణ, శ్రీనివాస్‌గౌడ్, ప్రభాకర్, ఖదీర్, రాములు పాల్గొన్నారు.

పంటల నమోదు పారదర్శకంగా ఉండాలి

వ్యవసాయ శాఖ జిల్లా అధికారి గీతారెడ్డి


పంటలను పరిశీలిస్తున్న గీతారెడ్డి తదితరులు

చేవెళ్ల: వానాకాలం పంట వివరాల నమోదు పారదర్శకంగా చేపట్టాలని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి గీతారెడ్డి ఆదేశించారు. మండలంలోని ఆలూరు గ్రామంలో పంటల నమోదు ప్రక్రియను బుధవారం ఆమె స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా పంటల వివరాలు నమోదు చేస్తున్నట్లు చెప్పారు. తద్వారా తీసుకోవాల్సిన చర్యలు, దిగుబడి అంచనాలు తెలిసే అవకాశం ఉంటుందని అన్నారు. అనంతరం యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మండల అధికారి తులసీ, ఏఈఓ రాజేశ్వర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం


కెఎల్ యూనివర్సిటీలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు

కె.ఎల్.యూనివర్సిటీ క్యాంపస్ ప్రిన్సిపాల్ రామకృష్ణ

మొయినాబాద్‌రూరల్: పర్యావరణ పరిరక్షణకు ప్రజలు, ప్రకృతికి మధ్య సమరస్యా పూర్వక సహజీవనం పెంపొందించాలనే ఉద్దేశంతో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నామని కె.ఎల్. యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని అజీజ్‌నగర్ సమీపంలో గల కెఎల్ యూనివర్సిటీ క్యాంపస్ ఆవరణలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా బుధవారం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ.. దేశంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో కెఎల్ యూనివర్సిటీ ఒకటని గుర్తు చేశారు. పచ్చదనాన్ని పెంపొందించే లక్ష్యంతో సీఎం కేసీఆర్ హరితహార కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షకులుగా మారాలన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో కళాశాల హెచ్ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీయే



నూతన సభ్యులను సన్మానిస్తున్న శ్రీనివాస్‌గౌడ్

పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్

షాద్‌నగర్‌రూరల్: రాబోయే ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ సభ్యుడు కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఫరూక్‌నగర్ మండలంలోని ఎలికట్టలో బుధవారం యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కాటసుధీర్ ఆధ్వర్యంలో కడెంపల్లి సమక్షంలో గ్రామ యువజన కాంగ్రెస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా నారం దినేష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా బోయినపల్లి శ్రీకాంత్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బక్క కార్తీక్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కడెంపల్లి మాట్లాడుతూ.. పార్టీ అభివృద్ధికి పని చేసిన ప్రతిఒక్కరికి పదవులు వస్తాయన్నారు. సామాన్య కార్యకర్త నాయకుడిగా ఎదగడానికి కాంగ్రెస్ పార్టీలో మాత్రమే సాధ్యమని అన్నారు. అలాగే, కాటసుధీర్ మాట్లాడుతూ...రాబోయే రోజుల్లో తెలంగాణలో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు అహర్నిశలు కృషి చే స్తామని అన్నారు. అన్ని గ్రామాలలో యుజన కాంగ్రెస్ కమిటీలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సుధీర్, శ్రీపాదరెడ్డి, అశోక్‌గౌడ్, నరేష్‌గౌడ్, రాజేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

రైతులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం


విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం, తదితరులు

చేవెళ్ల: రైతులకు నిరంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు మూడు గంటల కరెంట్ ఇచ్చే ఆలోచనలో ఉంది. కావునా, ఈ మాటలు బయటకు వచ్చాయన్నారు. కాంగ్రెస్ నాయకులు రైతులకు ఇస్తున్న కరెంట్‌పై రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. రాష్ట్రం వచ్చిన తరువాత ఎన్నో ప్రాజెక్టులను తీసుకువచ్చి రైతులకు సాగు నీరు అందించేందుకు కృషి చేస్తోందని చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు రాంచంద్రయ్య గౌడ్, రత్నం, మల్కాపూర్ మానిక్యరెడ్డి, పాండు, కంజర్ల బాస్కర్, ఇంద్రసేనారెడ్డి, రవి, కృష్ణ, మహేందర్, విష్ణువర్ధన్‌రెడ్డి, శంకర్, రాజు, మతీన్, భాస్కర్, రాజు, తదితరులు ఉన్నారు.

జీపీ కార్మికులను బాధపెట్టడం సరికాదు..


వర్షంలో తడుస్తూ సమ్మె చేస్తున్న కార్మికులు


మొయినాబాద్‌లో..



షాద్‌నగర్‌రూరల్: సమ్మెలో మాట్లాడుతున్న శివ

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్

మొయినాబాద్‌రూరల్: జీపీ కార్మికుల చేస్తున్న సమ్మె బుధవారం 14వ రోజుకు చేరింది. ఇప్పటి వరకు ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్ అన్నారు. రెండు రోజులుగా ఏకధాటిగా వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా వర్షంలోనే సమ్మె కొనసాగిస్తున్నారు. ఈ సమ్మెలో దేవేందర్ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, 51 జీఓ రద్దు చేయాలని ఆయన సూచించారు. కార్మికులను బాధపెట్టడం ప్రభుత్వానికి మంచిదికాదన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి అజీజ్‌నగర్ ప్రవీణ్, పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు అంజనేయులుగౌడ్, అజీజ్‌నగర్ సుధాకర్, మాణిక్యం, కార్మికులు పాల్గొన్నారు.

వర్షాన్ని సైతం లెక్క చేయకుండా..

షాబాద్: తమ సమస్యలు పరిష్కరించాలని వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నట్లు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ పేర్కొన్నారు. బుధవారం సమ్మెలో పాల్గొన ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. మున్సిపల్ కార్మికుల మాదిరిగా వేతనాలు పెంచాలని ఈఎస్ఐ, పీఎఫ్ కల్పించాలన్నారు. మల్టీపర్పస్ వర్క్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు తదితరులున్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

షాద్‌నగర్‌రూరల్: జీపీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శివ డిమాండ్ చేశారు. జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారం 14వ రోజుకు చేరింది. ఈ సమ్మెకు ఎస్ఎఫ్ఐ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ.. న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని 14 రోజులుగా జీపీ కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఆరు నెలలుగా సరైన వేతనాలు లేకపోవడంతో కార్మికులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక రాష్ట్రంలో బతుకులు బాగుపడుతాయనుకుంటే ప్రభుత్వం అవలంబిస్తున్న మొండి వైఖరితో నిరాశే మిగిలిందని వాపోయారు. బంగారు తెలంగాణలో కార్మికులకు ఉద్యోగ భద్రత కరువైందని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు యాదగిరి, జీపీ కార్మికులు జంగయ్య, యాదయ్య, అంజయ్య, మల్లయ్య, కృష్ణయ్య, చంద్రమ్మ, ప్రమీల, పద్మమ్మ, బాలమణి, నర్సమ్మ, మైసమ్మ, జంగమ్మ, చిట్టెమ్మ, శ్యామలమ్మ తదితరులు పాల్గొన్నారు.